నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 25 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 25, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES

## చేరికల జోరు

బీఆర్ఎస్‌లో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు ఈదునూరి ప్రేమ్ కుమార్ బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న పథకాలను చూసే యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**- పెద్దపలి, అక్టోబర్ 24**



పెద్దపల్లి: ప్రేమ్‌కుమార్‌కు గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేత



జంగిలి రమేశ్‌కు కండువా కప్పుతున్న పుట్ట మధూకర్

మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిలి రమేశ్ ఆ పార్టీని వీడారు. మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. రమేశ్ సతీమణి ధన్వాడ ఉప సర్పంచ్‌గా కొనసాగుతుండగా, ఆయన 30 ఏండ్లుగా కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ముఖ్య అనుచరుడిగానూ కొనసాగుతున్నారు. అయితే శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడ నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయుకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. **- మంథని, అక్టోబర్ 24**




# గుండెగుండెలో గులాబీ

### బీఆర్ఎస్‌కు చెక్కుచెదరని ప్రజాదరణ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో బీఆర్ఎస్ గడపగడపకూ చేరువైంది. నాటి ఉద్యమం నుంచి నేటి బంగారు తెలంగాణ దాకా గుండెగుండెనూ తాకింది. అందుకే ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఆది నుంచీ అధినేత కేసీఆర్‌కు జైకొడుతున్నది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుండగా, ఈ రెండు ఎన్నికలను పరిశీలిస్తే.. ప్రజాదరణ ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. ఇదే సమయంలో గులాబీ పార్టీని ఓడించేందుకు ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ వివిధ పార్టీలతో జతకట్టినా ప్రజలు దూరం పెడుతూనే ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. హస్తం పార్టీకి ప్రజల మద్దతు అంతంతే ఉండగా, కమలం పార్టీని మాత్రం దాదాపు కనుమరుగు చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే.. 2018 – 2023 మధ్య ప్రతి నియోజకవర్గంలోనూ అంచనాలకు మించి అభివృద్ధి జరిగిందని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాయని, అందుకే గతం కన్నా ఈ సారి అదనపు మద్దతు పెరుగుతుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ఊహించని స్పందన వస్తుండగా, అనుకున్న ప్రకారం ఓట్లు వస్తే బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో మరో రికార్డును సొంతం చేసుకుంటుందని చెబుతున్నారు.

**- కరీంనగర్, అక్టోబర్ 24**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

- ఏయేటికాయేడు పెరుగుతున్న మద్దతు
- 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పుతో స్పష్టం
- అందుకో లేనంత దూరంలో బీజేపీ, కాంగ్రెస్
- ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ పార్టీలను దూరం కొట్టిన ప్రజలు
- గడపగడపకూ చేరువైన గులాబీ పార్టీ
- గడిచిన ఐదేండ్లలో ఊహించని ప్రగతి
- కండ్లముందే అభివృద్ధి, సంక్షేమం
- ఇటీవలి మ్యానిఫెస్టోపై జోరుగా చర్చ
- ఈసారి మరింత మద్దతు పెరుగుతుందనే అంచనాలు
- ప్రగతి ఫలాలు కారుకు కలిసి వస్తాయంటున్న రాజకీయ విశ్లేషకులు

..మధ్యపేజీలో

# అంబరాన్నంటిన దసరా సంబురాలు

దసరా సంబురాలు అంబరాన్నంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో ఘనంగా జరిగాయి. సోమవారం పెద్ద ఎత్తున జరగ్గా, సాయంత్రం 'రామ్‌లీల'కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయుధ, వాహన పూజలు, దర్శనాలతో దేవాలయాలు కిటకిటలాడాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మార్క్‌ఫెడ్ మైదానంలో మంత్రి గంగుల కమలాకర్, గోదావరిఖనిలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి.. కరీంనగర్‌లోని శ్రీపురం కాలనీలో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్‌తో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆయాచోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎమ్మెల్సీలు, జడ్పీ అధ్యక్షులు పాల్గొన్నారు. అంతా మంచే జరగాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని దుర్గాదేవిని వేడుకున్నారు.

**- పెద్దపల్లి, అక్టోబర్ 24**

..లోపలిపేజీల్లో

- భక్తిశ్రద్ధలతో శమీపూజలు
- ఆకట్టుకున్న 'రామ్‌లీల'లు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- అంతటా వాహన, ఆయుధ పూజలు
- వేడుకల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు



కోల్‌సిటీ: 'ఖని'లో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న మంత్రి కొప్పుల దంపతులు, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## బీఆర్ఎస్ గూటికి మాజీ ఎంపీపీలు

- త్వరలో చేరనున్న సీ సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి
- ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా
- నేడో రేపో గులాబీ కండువా కప్పనేందుకు సిద్ధం
- పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు

.. IVలో

## స్వేచ్ఛగా ఓటువేసేలా వాతావరణం

- కేంద్ర బలగాలతో కలిసి పనిచేయాలి
- ఎన్నికల నిర్వహణపై సమీక్షలో సీపీ రెమో రాజేశ్వరి
- హాజరైన సీఏపీఎఫ్, కమిషనరేట్ పోలీస్ అధికారులు

..8లో